## క్లుప్తంగా

### విద్యార్థులకు రోబోటిక్స్ పై శిక్షణ

**ఖలీల్‌వాడి:** జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్సీ ఆధ్వర్యంలో 'రోబోటిక్స్ ఇన్ అకడమిక్స్ (ఆర్ఐఏ)' పై శిక్షణ ఇచ్చినట్లు డీఈవో అశోక్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 12 పాఠశాలల్లో రోబోటిక్స్ వర్క్‌షాప్‌లు నిర్వహించారని, ఇందులో 1450 మంది విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రతి పాఠశాలకు రోబోటిక్స్ కిట్లు అందించారని తెలిపారు. నగరంలోని ముబారక్‌నగర్ హైస్కూల్‌లో రోబోటిక్స్ శిక్షణను జిల్లా సైన్స్ ఆఫీసర్ గంగా కిషన్ సందర్శించారు. కార్యక్రమంలో సోహం అకాడమీ వ్యవస్థాపకులు కొమరగిరి సహదేవ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు కాంగ్రెస్ సమావేశం

**డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్):** డీసీసీ నియామకం నేపథ్యంలో మండల కేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం ఉదయం డిచ్‌పల్లి బ్లాక్ పరిధిలోని డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి, మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాలకు సంబంధించిన సమావేశం నిర్వహించనున్నట్లు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మధ్యాహ్నం ధర్పల్లిలోని పాత గురడి రెడ్డి సంఘం ఫంక్షన్‌హాల్‌లో ధర్పల్లి బ్లాక్ పరిధిలోని ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ మండలాల సమావేశం నిర్వహిస్తామన్నారు.

### '21 ప్యాకేజీ' పనులు పూర్తిచేయాలి

**డిచ్‌పల్లి:** ప్రాణహిత–చేవేళ్ల మంచిప్ప 21 ప్యాకేజీ పనులు పూర్తి చేసి రూరల్ నియోజకవర్గంలోని 84వేల ఎకరాలకు నీళ్లు అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. మండలంలోని ఘన్‌పూర్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గంగాధర్, సాయినాథ్, దేవస్వామి, గంగాధర్, గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

### మండల స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం



**డిచ్‌పల్లి:** మండలంలోని సీఎంసీ మైదానంలో గురువారం డిచ్‌పల్లి పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత మత్తు పదార్థాలకు,డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. సీఐ వినోద్, ఎస్ఐ మహ్మద్ షరీఫ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన వాలీబాల్ టోర్నీ

**జక్రాన్‌పల్లి:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు గురువారం ముగిసాయి. ముగింపు ఉత్సవాలకు సీపీ సాయి చైతన్య ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

### ఎస్సైని కలిసిన వీడీసీ సభ్యులు

**సిరికొండ:** మండలంలోని పెద్దవాల్గోట్ వీడీసీ సభ్యులు గురువారం ఎస్సై రామకృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలోని పలు విషయాలపై వారు ఎస్సైతో చర్చించారు. ఎస్సైని శాలువాతో సన్మానించారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 1,32,900 | వెండి(కిలో) | 1,97,000 |
| 22 క్యారెట్స్ | 1,22,470 | - నిజామాబాద్ బిజినెస్ | |

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు | డ్రెస్సడ్ | 160 |
| | (కిలోకు) | లైవ్ | 120 |
| స్కిన్‌లెస్ | 180 | మటన్ | 800 |

### కూరగాయల ధరలు(రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 16 | 32 | గాజరుగడ్డ | 60 | 120 |
| బెండకాయ | 40 | 80 | పచ్చిమిర్చి | 40 | 80 |
| జీరకాయ | 60 | 120 | దోసకాయ | 30 | 60 |
| దొండకాయ | 50 | 100 | ఆలుగడ్డ | 30 | 60 |
| జిర్నిసుకాయ | 100 | 180 | గోబిగడ్డ | 25 | 50 |
| కాకరకాయ | 40 | 80 | గోబిపువ్వు | 40 | 80 |
| వంకాయ | 50 | 100 | బీట్‌రూట్ | 40 | 80 |
| పాలకూర | 60 | 120 | కరివేపాకు | 40 | 80 |
| మెంతికూర | 80 | 160 | చామగడ్డ | 40 | 60 |
| కొత్తిమీర | 70 | 140 | చిక్కుడుకాయ | 80 | 160 |
| పుదీనా | 60 | 120 | గోరుచిక్కుడు | 80 | 160 |
| క్యాప్సికం | 60 | 120 | | | -సుభాష్‌నగర్ |

# రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు

- రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నగరంలో బీసీ బంద్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్, జగన్

**డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్):** రాష్ట్ర బీసీ జేఏసీ సంఘం ఈనెల 18న నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్ తెలిపారు. ఈమేరకు గురువారం నిజామాబాద్‌లోని తమ నివాసంలో బంద్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలు కష్టపడే కులాలని వారికి న్యాయమైన వాటా దక్కాలని అన్నారు. బీసీలకు న్యాయం జరిగే వరకు ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలుస్తామన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, సభ్యులు ఆకుల ప్రసాద్, కొయ్యాడ శంకర్, చంద్రకాంత్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

**బంద్‌ను విజయవంతం చేయాలి**

**నిజామాబాద్ సిటీ:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18న చేపట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతంచేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని కోటగల్లి ఎన్ఆర్‌భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు వెంకన్న, డి.రాజేశ్వర్, ముస్కె సుధాకర్, కే.గంగాధర్, బి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలో మాట్లాడుతున్న వనమాల కృష్ణ

**42శాతం రిజర్వేషన్లు కల్పించాలని వినతి**

**సుభాష్‌నగర్:** స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ జన సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నగర అధ్యక్షుడు దువ్వ వెంకట్ మాట్లాడుతూ..18న బంద్‌కు తెలంగాణ జన సమితి మద్దతు పలికిందని తెలిపారు. నాయకులు మర్రి కిరణ్, తమలపాకుల గంగాధర్, సుంకరి గంగాధర్, సలీం, తదితరులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీజేఎస్ నాయకులు

# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం



మునిపల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి

- మునిపల్లి గ్రామాభివృద్ధికి రూ.2కోట్ల నిధులు మంజూరు
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**జక్రాన్‌పల్లి:** రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే లక్ష్యంగా కృషి చేస్తోందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. అలాగే మండలంలోని మునిపల్లి గ్రామాభివృద్ధికి రూ.2కోట్ల 29 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని మునిపల్లి, అర్గుల్ గ్రామాల్లో గురువారం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా మునిపల్లిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి కొనసాగించాలన్నారు. తహసీల్దార్ కిరణ్మయి, నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, చిన్న సాయిరెడ్డి, రాజన్న, గోర్త రాజేందర్, గంగారెడ్డి, నర్సారెడ్డి, చిన్నారెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

**నగరంలో మొబైల్ ఫిష్‌వ్యాన్ ప్రారంభం**

**నిజామాబాద్ రూరల్:** నగరంలోని కంఠేశ్వర్ బైపాస్‌లోగల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మొబైల్ ఫిష్ వ్యాన్‌ను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఫిషరీస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్మిట్ చేసి, దుబ్బాక గంగమణి పేరును డీఆర్‌డీవో ద్వారా పంపించిందని తెలిపారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వాహనానికి రూ.6లక్షల సబ్సిడీతో, 4 శాతం వడ్డీతో సంఘం నుంచి రుణం అందజేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. నాయకులు నరేష్, రమేష్, శ్రీనివాస్, కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలి

**నిజామాబాద్ రూరల్:** పిల్లలకు పోషకాహారాన్ని అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రామకృష్ణ ధ్యాన మందిరంలో గురువారం సూపర్ వైజిడ్ సప్లమెంటరీ ఫీడింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన, డీఎంహెచ్‌వో రాజశ్రీ, ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీడీపీవోలు, సూపర్‌వైజర్‌లు, సీహెచ్‌వోలు, అందరూ సమష్టిగా కృషి చేసి చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. అలాగే బాలింతలు రక్తహీనతకు లోనుకాకుండా పౌష్టికాహారం అందించాలన్నారు. జిల్లా సంక్షేమాధికారిణి రసూల్‌బీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

### మహిళా పారిశ్రామికవేత్తల ప్రదర్శన



**నిజామాబాద్ రూరల్:** నగరంలోని అశోక అవెన్యూ క్లబ్ హౌస్‌లో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని సాక్షమ్ గ్రూప్ వ్యవస్థాపకులు యోగిత సోమాని, శ్వేతా గుప్తా నేతృత్వంలో గురువారం మొదటిసారిగా 'మహిళా పారిశ్రామికవేత్తల ప్రదర్శన–అమ్మకాలు' నిర్వహించారు. ఈసందర్భంగా 18 మందికిపైగా మహిళా పారిశ్రామికవేత్తలు తమ ప్రత్యేక ఉత్పత్తులు, సృజనాత్మక వ్యాపార ఆలోచనలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

### గ్రామాలకు బస్సులు నడపాలి

**నిజామాబాద్ సిటీ:** నిజామాబాద్ నగర శివారు గ్రామాలతోపాటు మోపాల్ మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడపాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు. ఈమేరకు జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జ్యోత్స్నకు గురువారం వారు వినతిపత్రం సమర్పించారు. బోర్గాం (పి), తాడెం, మోపాల్, కంజర, కులాస్‌పూర్, కులాస్‌పూర్ తండ, ముల్లంగి, ఘన్‌పూర్ వరకు ఆర్టీసీ బస్సులు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. నాయకులు సాయికిరణ్, ప్రసాద్, ప్రసాద్, ఇస్మాయిల్, పవన్, వినీల్, శ్రవణ్, యశ్వంత్, సాయి కుమార్, రోహన్, భాను, చంద్ర పాల్గొన్నారు.

# పార్టీ విధేయులకే మొదటి ప్రాధాన్యత



నగరంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న రిజ్వాన్ అర్షద్

- జిల్లా కాంగ్రెస్ పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్
- నగరంలో కాంగ్రెస్ శ్రేణుల విస్తృతస్థాయి సమావేశం

**నిజామాబాద్ సిటీ:** కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉంటూ అందరినీ కలుపుకొని పోయేవారికే అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పనున్నట్లు కర్ణాటక ఎమ్మెల్యే, పార్టీ జిల్లా పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ఓ హోటల్‌లో గురువారం డీసీసీ, సీసీసీ అధ్యక్ష ఎన్నికలపై నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అనంతరం రిజ్వాన్ మాట్లాడుతూ.. ఏఐసీసీ నాయకుల ఆదేశాలతో డీసీసీ, సీసీసీ అధ్యక్ష పదవుల ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పార్టీని వీడకుండా 14 సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసేవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థుల పరిశీలన తర్వాత నియామకాలను ఖరారు చేయడానికి జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు సమర్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్‌అలీ, ఎమ్మెల్సీ వెంకట్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్‌గౌడ్, రత్నాకర్, జావేద్ అక్రం తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడవచ్చు



ఏడో బెటాలియన్‌లో మాట్లాడుతున్న వెంకటేష్

**డిచ్‌పల్లి:** సరైన సమయంలో సీపీఆర్ చేసినట్లయితే హార్ట్ ఎటాక్ వచ్చిన వారి ప్రాణాలను కాపాడవచ్చని జిల్లా ఎపిడమిక్ అధికారి వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ ఏడవ బెటాలియన్‌లో గురువారం సీపీఆర్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండె పోటు వచ్చిన పది మందిలో ఒకరు మాత్రమే ఆస్పత్రికి వెళ్తున్న క్రమంలో బతుకుతున్నారన్నారు. వారికి సరైన సమయంలో సీపీఆర్ అందించినట్లయితే సగం మందిని కాపాడవచ్చన్నారు. సీపీఆర్‌పై అవగాహన కల్పించేందుకు నైపుణ్యాలను నేర్చుకునేందుకు ఇతరులను ప్రోత్సహించేందుకు ప్రతిజ్ఞ చేశారు. బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ సీహెచ్ సాంబశివరాంలు, పీవోఎస్‌సీడీ సామ్రాట్ యాదవ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**నగరంలో..**

**నిజామాబాద్‌నాగారం:** నగరంలోని తెలంగాణ అమరవీరుల పార్కులో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యుడు అరవింద్ సీపీఆర్ ఎలా చేయాలో చూపించారు. వాకర్ సభ్యులు పంతులు, ఒడ్డెన్న, భూమన్న, సుభాష్, ఆయుష్ పురుషోత్తం, కిషన్, సాయగౌడ్, రాజు పాల్గొన్నారు.

### ఘనంగా అనస్థీషియా డే



**నిజామాబాద్ నాగారం:** నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో గురువారం స్పైన్ డే, అనస్థీషియా డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా న్యూరో సర్జన్ శ్రీకృష్ణాదిత్య మాట్లాడుతూ.. వెన్నెముక నొప్పి, మెడ నొప్పి, నడుము నొప్పి వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. డాక్టర్ వాసు మాట్లాడుతూ.. శస్త్రచికిత్సల్లో అనస్థీషియా విభాగం పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన

**నిజామాబాద్‌నాగారం:** నగరంలోని వెనుకబడిన బాలికల కళాశాల వసతి గృహంలో గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రొమ్ముక్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ పానస అరవింద్ మాట్లాడుతూ.. రొమ్ము క్యాన్సర్ లక్షణాలు, చికిత్స గురించి వివరించారు. క్లబ్ ప్రతినిధులు పాకాల నరసింహరావు, గంజి రమేష్, చంద్రశేఖర్, అంజుమ్ పాల్గొన్నారు.



### కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**నిజామాబాద్ సిటీ:** జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని నాందేవ్‌వాడలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు నూర్జహాన్, శంకర్ గౌడ్, జంగం గంగాధర్, పెద్ది వెంకట్రాములు, కొండ గంగాధర్, వెంకటేష్, సిర్ప లింగం, సాగర్, రాజేశ్వరి, రాజేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు టీకాలు వేయించాలి





ఎల్లారెడ్డిపల్లెలో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది.. కాల్‌పోల్ గ్రామంలో..

**ఇందల్వాయి:** పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి గంగాప్రసాద్ పాడి రైతులకు సూచించారు. మండలంలోని ఎల్లారెడ్డిపల్లెలో గురువారం పశువులకు ఉచితంగా టీకాలను వేసినట్లు తెలిపారు. అధికారులు రాజు, తిరుపతి, గోపాలమిత్రలు బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**మోపాల్:** మండలంలోని కాల్‌పోల్ గ్రామంలో గురువారం పశు వైద్య, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణా టీకాల కార్యక్రమం కొనసాగింది. ఈసందర్భంగా పశువైద్యాధికారి శిరీష పశువులకు టీకాలు వేశారు. వెటర్నరీ సిబ్బంది, గోపాలమిత్రలు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లు

**సిరికొండ:** మండలంలోని చీమన్‌పల్లి గుడిపేట నుంచి శాంతినగర్ వరకు తారు రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి మంజూరు చేయించారని డీసీసీ కార్యదర్శి చందర్‌నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు బన్నాజీనాయక్, అంబర్‌సింగ్, పందిమడుగు సురేష్ పాల్గొన్నారు.

## సంక్షిప్తం

**సాంకేతికత, రోబోటిక్స్‌పై శిక్షణ**



**సిరికొండ/మోపాల్:** సిరికొండ మండలంలోని రావుట్ల జెడ్పీహెచ్ఎస్, నగరశివారులోని బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం సోహం అకాడమీ సౌజన్యంతో రోబోటిక్స్‌పై విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు.విద్యార్థులకు రోబోటిక్స్ పనితీరు,తదితర సాంకేతిక అంశాలపైఅవగాహనకల్పించారు.

**అనుమతులు తీసుకోవాలి**

**ధర్పల్లి:** టపాకాయలు విక్రయించే వ్యాపారులు అన్ని రకాల అనుమతులను తీసుకోవాలని ఎస్సై కళ్యాణి తెలిపారు. ధర్పల్లి పోలీస్ స్టేషన్‌లో గురువారం టపాసుల వ్యాపారులకు నోటీసులను అందజేశారు.

**సిరికొండ:** టపాసుల వ్యాపారులు నిబంధనలను పాటించాలని ఎస్సై రామకృష్ణ సూచించారు. ఈమేరకు పోలీస్ స్టేషన్‌లో వ్యాపారులకు ఎస్సై నోటీసులను అందజేశారు.

**నేడు 'ఛలో రాజ్‌భవన్'**

**నిజామాబాద్ సిటీ:** బీసీ రిజర్వేషన్లపై కేంద్రం చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఛలో రాజ్‌భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు తెలిపారు. జిల్లాకేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దివెంకట్రాములు, శంకర్ గౌడ్, నూర్జహాన్ పాల్గొన్నారు.

**ఆరుగురి బైండోవర్**

**నిజామాబాద్ రూరల్:** నగరంలోని భాగ్యనగర్‌లో ఉన్న బెల్ట్ షాపు వద్ద న్యూసెన్స్ చేస్తున్నారని ఆరుగురిని రూరల్ మండల తహసీల్దార్ అనురుద్ ఎదుట బైండోవర్ చేసినట్లు రూరల్ హెస్‌ఎచ్‌వో మహ్మద్ ఆరీఫ్ గురువారం తెలిపారు. అనుమతులు లేనిచోట మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**గంజాయి కలిగిన వ్యక్తి అరెస్టు**

**నిజామాబాద్ అర్బన్:** నగరంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో గంజాయి కలిగిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు మూడో టౌన్ ఎస్సై హరిబాబు గురువారం తెలిపారు. బుధవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పోలీసులను చూసి పారిపోతుండగా శివతేజ అనే వ్యక్తిని పట్టుకోగా, అతని వద్ద ఉన్న 110 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతడిని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

**డ్రంకన్‌డ్రైవ్ కేసులో నాలుగురోజుల జైలు**

**మోపాల్:** మండలంలో ఇటీవల పోలీసులు డ్రంకన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టగా కులాస్‌పూర్ తండాకు చెందిన గణేష్, సిర్పూర్‌కు చెందిన మహిపాల్‌కు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని గురువారం కోర్టులో హాజరుపర్చగా, జడ్జి వారికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.


**రూరల్ ఎమ్మెల్యేకు ఉపాధ్యాయ సంఘాల వినతి**

**నిజామాబాద్ నాగారం:** నగరంలోని పాత జిల్లా విద్యాశాఖ కార్యాలయం, భవనం ప్రాతినిధ్యంపై ఉపాధ్యాయ సంఘాలు గురువారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికికు వినతి పత్రం అందజేశారు. సదరు భవనం, స్థలం విద్యాశాఖకే లభించేవిధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

**ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన**

**నిజామాబాద్ అర్బన్:** నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో గురువారం ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎన్‌సీసీ విద్యార్థులతో పాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, తదితర అంశాలతో కూడిన పోస్టర్లను ప్రదర్శించారు. హెల్మెట్ ధరించని వారికి హెల్మెట్ ధరింపజేశారు.

**వ్యవసాయ క్షేత్ర పర్యటన**




**నిజామాబాద్ రూరల్:** మోపాల్ మండలంలోని బోర్గం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు గురువారం గూపన్‌పల్లి శివారులోని చిన్ని కృష్ణుడు (నాగుల చిన్నగంగారం) సేంద్రీయ పద్ధతుల ద్వారా సాగు చేస్తున్న పొలంలో విద్యార్థులు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. వారి సాగు పద్ధతులను తెలుసుకున్నారు. నేషనల్ గ్రీన్ కోర్‌లో భాగంగా విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ కార్యక్రమం చేపట్టినట్లు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు వివరించారు.

**29 'ఇందూరు యువత' వార్షికోత్సవం**

**నిజామాబాద్ నాగారం:** నగరంలోని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవం ఈనెల 29న నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు తెలిపారు. నాందేవ్‌వాడలో గల సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో తమ సంస్థ నిరంతరం సమాజం కోసం కృషి చేస్తుందన్నారు. సంస్థ ప్రతినిధులు బాలకిషన్, సుజాత రెడ్డి, చందా జగన్ మోహన్, ప్రశాంత్, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బాలల సంరక్షణపై శిక్షణ



**మోపాల్:** నగరశివారులోని బోర్గాం (పి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల సంరక్షణ అంశంపై అందిస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈసందర్భంగా ఏఎంవో బాలకృష్ణ, హెచ్‌ఎం శంకర్ మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ నేరాల నివారణపై శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ప్రజ్వల, సురేష్‌కుమార్, రమాదేవి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.